మీరు లక్కీ.. మీకిద్దరు సేవకులు

- అధికారంలోకి రాగానే సత్తుపల్లి జిల్లా
- కల్లూరులో ఏఐసీసీ నేత ప్రియాంకాగాంధీ



మాట్లాడుతున్న ప్రియాంకాగాంధీ, పక్కన రాగమయి, పొంగులేటి, దయానంద్ తదితరులు

సత్తుపల్లి/కల్లూరురూరల్: 'ఇందిరమ్మ గుర్తుందా? 40ఏళ్లయినా ఎందుకు గుర్తుంది? ఆమె మీకోసం పనిచేసింది. భూమి ఇచ్చింది. నీరు ఇచ్చింది. ఉద్యోగాలు ఇచ్చింది. అందుకే ఆమె మీకు గుర్తుంది'అని ఏఐసీసీ అగ్రనేత ప్రియాంకాగాంధీ అన్నారు. సత్తుపల్లి కాంగ్రెస్ అభ్యర్థి మట్టా రాగమయి విజయాన్ని కాంక్షిస్తూ కల్లూరులో శనివారం జరిగిన రోడ్ షో, కార్నర్ మీటింగ్‌లో ఆమె మాట్లాడారు. సత్తుపల్లి ప్రజలకు మట్టా రాగమయి, మట్టా దయానంద్ సేవకులుగా ఉన్నారని తెలిపారు. ఇప్పటికే ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టిన వారికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. కాగా, పదేళ్ల కేసీఆర్ పరిపాలనలో ప్రజలు జీవితాల్లో మార్పు రాకపోగా, సింగరేణి ప్రైవేటీకరణకు కుట్ర పన్నారని తెలిపారు. ఇంట్లో ఎవరైనా తప్పు చేస్తే కోప్పడినట్లే తప్పు చేస్తున్న నేతలను కోప్పడాలని సూచించారు. అలాగే, ఎన్నికల ముందు డబ్బు తీసుకోకుండా తెలంగాణ బిడ్డలు ఓటును అమ్ముకోరని చాటిచెప్పాలన్నారు. కాగా, కాంగ్రెస్‌కు ఓటు వేయడం ద్వారా బీఆర్ఎస్‌కు గుణపాఠం చెప్పాలని, తద్వారా ఇందిరమ్మ రాజ్యం.. ప్రజల రాజ్యం వస్తుందని ప్రియాంక తెలిపారు.

సత్తుపల్లి జిల్లా చేస్తాం..

ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరిక సత్తుపల్లి జిల్లా విషయాన్ని పార్టీ పెద్దలతో చర్చించి పరిష్కరిస్తామని ప్రియాంకగాంధీ హామీ ఇచ్చారు. ఈ సమయంలో ప్రజలు కాంగ్రెస్ పార్టీని బలపర్చాలని కోరారు. ఈ ప్రచారంలో సత్తుపల్లి, పాలేరు, ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థులు మట్టా రాగమయి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, నాయకులు మట్టా దయానంద్, వక్కలగడ్డ సోమచంద్రశేఖర్, ఎండీ.అమర్లహా, దండు ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రియాంకకు ఘన స్వాగతం..

కల్లూరులో జరిగిన ప్రచారానికి ప్రియాంకాగాంధీ వచ్చిన హెలీకాప్టర్ మధ్యాహ్నం 2.15గంటలకు చేరుకుంది. ఆమెకు కాంగ్రెస్ అభ్యర్థి మట్టా రాగమయి పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. కాగా, ఖమ్మం నుంచి రోడ్డు మార్గాన వచ్చిన పాలేరు, ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు రద్దీలో చిక్కుకుపోయారు. దీంతో భద్రతాసిబ్బంది నానాతిప్పలు పడి వారిద్దరిని వేదికపైకి తీసుకెళ్లాల్సి వచ్చింది. ఇక సభలో చిరునవ్వులు చిందిస్తూ ప్రియాంక మాట్లాడిన తీరు ప్రజలను ఆకట్టుకుంది.



కల్లూరు: కార్నర్ మీటింగ్‌లో పాల్గొన్న ప్రజలు

సభలో మాట్లాడుతున్న భట్టి విక్రమార్క, వేదికపై ప్రియాంక, నాయకులు



మధిరలో జన సునామీ



మధిర సభకు హాజరైన జనం

మధిర: మధిర కాంగ్రెస్ అభ్యర్థి, సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క విజయాన్ని కాంక్షిస్తూ శనివారం నిర్వహించిన విజయభేరి సభకు ప్రజలు, పార్టీ శ్రేణులు భారీగా తరలివచ్చారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల నుంచి పార్టీ శ్రేణులు వాహనాల్లో వేలాదిగా వచ్చారు. మధిర సమీపంలోని వైరా రోడ్డులో పీవీఆర్ కల్యాణమండపం ఎదురుగా సభ నిర్వహించగా... మూడు రంగుల జెండాలు, సోనియా, రాహుల్, ప్రియాంకాగాంధీ, మల్లికార్జున్ ఖర్గే తదితర నేతల ఫ్లెక్సీలు, కటౌట్లు ఏర్పాటుచేశారు. కాగా, ఇందిరాగాంధీ మనవరాలు, రాజీవ్‌గాంధీ కుమార్తె తొలిసారి మధిరకు వస్తున్నారనే సమాచారంతో వృద్ధులు కూడా స్వచ్ఛందంగా తరలివచ్చారు. ఇక ప్రియాంక మాట్లాడే సమయాన చేయి ఊపడం, చిరునవ్వులు అచ్చం నానమ్మను తలపించాయని చర్చించుకున్నారు. సభావేదికపై 3–50 గంటలకు చేరుకున్న ప్రియాంక, భట్టి ప్రసంగించాక 4–10నుంచి 4–43 గంటల వరకు ప్రసంగించారు. ఆమె ప్రసంగిస్తున్నప్పుడు మధ్యలో రెండు సార్లు కరెంట్ పోవడంతో తమ ప్రభుత్వం వస్తే విద్యుత్ కోతలు ఉండవని తెలిపారు. సభావేదిక పైకి టీడీపీ, సీపీఐ నాయకులను సైతం ఆహ్వానించారు. కాగా, ప్రియాంకాగాంధీకి భట్టి విక్రమార్క, నందిని దంపతులతో పాటు వారి కుమారుడు సూర్య విక్రమాదిత్య పట్టువస్త్రాలను అందజేసి అభిమానాన్ని చాటుకున్నారు.

కాంగ్రెస్ మాయమాటలు నమ్మొద్దు..

తల్లాడ: కాంగ్రెస్ మాయమాటలు నమ్మి మోసపోవద్దని, అభివృద్ధి చేసిన బీఆర్ఎస్‌ను ఆదరించాలని సత్తుపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. శనివారం తల్లాడ మండలంలోని రంగంబంజర, మల్సూర్‌తండా, మిట్టపల్లి, పాత పినపాక, నారయ్యబంజర, గొల్లగూడెం, మంగాపురం, రెడ్డిగూడెం, ముద్దునూరు, కుర్నవల్లి గ్రామాల్లో శనివారం ఎన్నికల ప్రచార సభల్లో ఆయన ప్రసంగించారు. ప్రతి గ్రామంలో సీసీ, బీటీ రోడ్లు వేశామని, ఆడబిడ్డలకు కల్యాణలక్ష్మి పథకం, ఆసరా పెన్షన్లు, రైతుబంధుతో పాటు ప్రతి పల్లెకు మౌళిక సదుపాయాలు కల్పించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదే నన్నారు. కేసీఆర్ మూడో సారి హ్యాట్రిక్ సీఎం కాబోతున్నారని, తెలంగాణా ప్రజలంతా బీఆర్ఎస్ వైపే మొగ్గు చూపుతున్నారని తెలిపారు. ప్రజలు ఎన్నికలప్పుడు వచ్చే కాంగ్రెస్ నాయకులను నమ్మే పరిస్థితి లేదని.. యాభై ఏళ్లలో చేయని అభివృద్ధి ఇప్పుడు చేస్తాననడం హాస్యాస్పదంగా ఉందన్నారు. తెలంగాణలో మళ్లీ సంక్షేమ పథకాలు ఇలానే కొనసాగాలంటే బీఆర్ఎస్‌కే ఓట్లేసి గెలిపించాలన్నారు. ఈ సందర్భంగా రంగంబంజర, మల్సూర్‌తండా, పినపాక గ్రామాల్లో ఇతర పార్టీలకు చెందిన పలు కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరాయి. పలు గ్రామాల్లో ఎమ్మెల్యే సండ్రకు మహిళలు హారతులు పట్టి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్, కొండూరి సుధాకర్, డీసీఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు, ఎంపీపీ శ్రీనివాసరావు, జెడ్పీటీసీ ప్రమీల, నాయకులు భద్రరాజు, వీరమోహన్‌రెడ్డి, వెంకట్‌లాల్, వీరభద్రరావు, వీరకృష్ణ, గోవర్ధన్, సర్పంచులు వరపర్ల ఉమా ఉదయ్, బద్దం నిర్మల, చింతల రేణుక, అయిలూరి లక్ష్మి, స్వరాజ్యం, నాయకులు లింగయ్య, బాబు, రాము, ప్రదీప్‌రెడ్డి, వెంకటయ్య, శివారెడ్డి, దాసురావు, రామిరెడ్డి, నరేష్‌రాజు పాల్గొన్నారు.



తల్లాడ: రంగంబంజరలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, నాయకులు

ద్విచక్ర వాహనంతో ప్రచారం..

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లికి చెందిన కళాకారుడు రమణ బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యను గెలిపించాలని కోరుతూ శనివారం తన ద్విచక్ర వాహనానికి చుట్టూ ఫ్లెక్సీ ఫ్రేమ్‌లు ఏర్పాటు చేసి మైకుతో ప్రచారం నిర్వహిస్తూ ఆకట్టుకున్నారు.



ద్విచక్ర వాహనంపై ప్రచారం చేస్తున్న రమణ

పోలింగ్ సమర్థవంతంగా నిర్వహించండి

సత్తుపల్లిటౌన్: ఈ నెల 30న జరుగనున్న శాసనసభ ఎన్నికల పోలింగ్‌ను సమర్థవంతంగా నిర్వహించాలని సత్తుపల్లి ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎస్.అశోకచక్రవర్తి స్పష్టంచేశారు. పట్టణంలోని లక్ష్మీ ప్రసన్న హాల్‌లో శనివారం సత్తుపల్లి నియోజకవర్గంలో విధులు నిర్వహించే ఓపీవో (అదర్ పోలింగ్ సిబ్బంది)లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికల విధులలో పొరపాట్లు దొర్లకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఓటరు రిజిస్టర్ల నిర్వహణ, ఫారాలు నింపడం, ఈవీఎం మిషన్ల పనితీరులపై వివరించారు. జిల్లాలోని పలు నియోజకవర్గాల నుంచి 700మంది పోలింగ్ సిబ్బంది రాగా.. మాస్టర్, ట్రైనర్లు ఎస్.మధుసూదనాచార్యులు, చెన్నకేశవరెడ్డి, హరికిరణ్, సుదర్శన్, సత్యం శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణను అసిస్టెంట్ కలెక్టర్ మయాంక్ సింగ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే.సుజాత, ఎంఈఓ బి.రాములు, అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆర్ఓ అశోకచక్రవర్తి

నియోజకవర్గానికో పోస్టల్ బూత్

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి నియోజకవర్గానికి ఖమ్మం, సత్తుపల్లి, వైరా, మధిర, పాలేరు నియోజకవర్గాల నుంచి 700మంది అదర్ పోలింగ్ సిబ్బంది శనివారం శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. వీరికి శిక్షణా కార్యక్రమం ప్రాంగణంలో ప్రత్యేకంగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కోసం బూత్‌లను ఏర్పాటు చేశారు. నియోజకవర్గానికి ఒక బ్యాలెట్ బూత్‌లను ఏర్పాటు చేసి అందులో సిబ్బందికి పత్రాలను స్వీకరించి సిరా చుక్క వేసి బాక్సులలో పోస్టల్ బ్యాలెట్ ఓట్లను వేయించారు. ఇదంతా సీసీ కెమెరా నిఘాతో పటిష్ఠ బందోబస్తు నిర్వహించారు.



నియోజకవర్గాల వారీగా ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లు

క్లుప్తంగా

బీఆర్ఎస్ పార్టీలో చేరిక

100 గిరిజన కుటుంబాలు..



బీఆర్ఎస్ కండువా కప్పుతున్న ఎంపీ బండి పార్థసారథిరెడ్డి, నాయకులు

కల్లూరురూరల్: మండలంలోని వాచ్యానాయక్ తాండలో 100 గిరిజన కుటుంబాలు ఎంపీ బండి పార్థసారథిరెడ్డి ఆధ్వర్యంలో శనివారం కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సుధాకర్, కీసర వెంకటేశ్వరరెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ వెంకటేశ్వరరావు, గిరిజన నాయకులు బిబాబు, నేపాల్, సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీజేపీ పార్టీల నుంచి..

కల్లూరురూరల్: మండలంలోని కాంగ్రెస్, బీజేపీకి చెందిన పలువురు సత్తుపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. కాంగ్రెస్ నుంచి గుర్రం శ్రీనివాసరావుతో పాటు ఆర్యవైశ్య ప్రముఖులు, రజకసంఘ నాయకులు, కల్లూరు గ్రామ పంచాయితీ వార్డు సభ్యులు పార్టీలో చేరగా.. వారందరికీ సండ్ర బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు పాలెపు రామారావు, జెడ్పీటీసీ అజయ్‌కుమార్, ఎంపీపీ బీరవల్లి రఘు, రాంబాబు, కమ్లి, ప్రసాద్, ప్రభాకర్, శ్రీను, పుల్లారావు, సుధీర్, గోవర్ధన్, సత్యనారాయణ, ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

సీపీఎం అభ్యర్థిని గెలిపించాలి

ఎర్రుపాలెం: మధిర అసెంబ్లీ ఎన్నికల్లో సీపీఎం అభ్యర్థి పాలడుగు భాస్కర్‌ను గెలిపించాలని సీఐటీయూ ఆలిండియా కోశాధికారి సాయిబాబా కోరారు. శనివారం మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. మధిర నియోజవర్గంలో పూర్వ వైభవాన్ని తీసుకొని రావడానికి ప్రయత్నం చేయాలని నాయకులు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, మండల కార్యదర్శి వీరయ్య, నాయకులు సంజీవరావు, కోటేశ్వరరావు, వెంకటేశ్వర్లు, లాల, సురేష్, రామకృష్ణ, టెన్నీస్, శ్రీనివాసరావు, నాగులమీరా, వెంకట్రామయ్య ఉన్నారు.

'నియంతృత్వ పాలనలో రాష్ట్రం'

సత్తుపల్లిటౌన్: ప్రజాస్వామిక తెలంగాణాను కోరుకున్న ప్రజలు నియంతృత్వ పాలనలో మగ్గిపోయారని సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు విమర్శించారు. సత్తుపల్లిలో ఆ పార్టీ అభ్యర్థి బీరెల్లి లాజరుకు మద్దతుగా కళాజాతాతో శనివారం భారీ ప్రదర్శన నిర్వహించారు. పౌర హక్కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కూకలకుంట రవి, కాటినేని శ్రీనివాసరావు, గంటా శ్రీనివాసరావు, వెంకన్న, గోకినేపల్లి లలిత, పరిమళ, నర్సమ్మ, ఏ.శరత్ పాల్గొన్నారు.

ప్రియాంకాగాంధీ సభకు తరలిన శ్రేణులు

చింతకాని/ఎర్రుపాలెం: మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన కాంగ్రెస్, సీపీఐ, టీడీపీ మండల నాయకులు, కార్యకర్తలు.. కాంగ్రెస్ నేత ప్రియాంకాగాంధీ పాల్గొన్న మధిర బహిరంగ సభకు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. ఆటోల్లో, ట్రాక్టర్లల్లో, టూవీలర్స్‌పైన కార్యకర్తలను తరలివెళ్లారు. కార్యక్రమంలో పీసీసీ మెంబర్ శీలం ప్రతాపరెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ అయిలూరి వెంకటేశ్వరరెడ్డి, మండల కమిటీ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, నాయకులు భాస్కర్, కిషోర్, గోవిందరావు, నాగార్జున్, బస్వయ్య, అప్పారావు, కోటేశ్వరరావు, సీపీఐ మండల కార్యదర్శి మల్లికార్జున్‌రావు, సహాయ కార్యదర్శి గోపాలరావు, టీడీపీ మండల అధ్యక్షుడు తాజుద్దీన్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



ఎర్రుపాలెం: తక్కెళ్లపాడు నుంచి సభకు తరలివెళ్తున్న కాంగ్రెస్ నాయకులు

కేసీఆర్‌కు అండగా నిలవాలి



మాట్లాడుతున్న ఎంపీ నామా, బీఆర్ఎస్ అభ్యర్థి మదన్‌లాల్, ఎమ్మెల్యే రాములునాయక్

వైరా/వైరారూరల్: పలుసంక్షేమ పథకాలతో ప్రజలను కంటి బిడ్డల్లా కాపాడుకుంటున్న సీఎం కేసీఆర్‌కు అండగా ఉండాల్సిన సమయం ఆసన్నమైందని ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు అన్నారు. వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ మదన్‌లాల్ విజయాన్ని కాంక్షిస్తూ శనివారం ఆయన వైరాలో ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్‌తో కలిసి బ్రాహ్మణపల్లి, బోడేపూడి కాలనీ, 7, 8 వార్డులలో ప్రచారం నిర్వహించి ఓటర్లతో ముఖాముఖి మాట్లాడారు. అదే విధంగా వైరా రూరల్ మండలంలోని పలు గ్రామాల్లో మదన్‌లాల్ విస్తృత ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని, బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మదన్‌లాల్, నాయకులు వెంకటేశ్వర్లు, రవి, సక్కుబాయి, మున్సిపల్ వైస్ చైర్మన్ సీతారాములు, విశ్వేశ్వరరావు, సునీత, కోటయ్య, నాగేశ్వరరావు, జెడ్పీటీసీ కనకదుర్గ, ఎంపీపీ పావని, లాల్‌మహ్మద్, వెంకటేశ్వర్లు, పెద్దభద్రయ్య, సంజీవరావు, కృష్ణార్జున్‌రావు, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి విస్తృత ప్రచారం

కొణిజర్ల: వైరా నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి మాలోత్ రాందాస్ నాయక్ శనివారం వైరా మున్సిపాలిటీ పరిధిలోని కొణిజర్ల మండలం పల్లిపాడు 15,16,17 వార్డుల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా వార్డుల్లో ప్రజలు ఆయనకు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను వివరిస్తూ.. ఓట్లు అభ్యర్థించారు. కార్యక్రమంలో వైరా నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు రాజశేఖర్, వైరా మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, 15వ వార్డు కౌన్సిలర్ సురేష్, నాయకులు శ్రీనివాసరావు, రోశయ్య, ఆనంద్, సుధాకర్‌రావు, వెంకట నర్సిరెడ్డి, హరినాద్, శ్రీను పాల్గొన్నారు.

బీజేపీని ఆశీర్వదించండి



ప్రచారం నిర్వహిస్తున్న సత్తుపల్లి బీజేపీ అభ్యర్థి నంబూరి రామలింగేశ్వరరావు

సత్తుపల్లి: రాష్ట్రంలో బీసీని ముఖ్యమంత్రి చేయాలనే ప్రధాని మోదీ సంకల్పం కోసం బీజేపీకి ఒక్క అవకాశం ఇవ్వాలని సత్తుపల్లి నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి నంబూరి రామలింగేశ్వరరావు కోరారు. శనివారం రాత్రి సత్తుపల్లి పట్టణంలో షాప్ టూ షాప్ ప్రచారం నిర్వహించారు. ఈ ఎన్నికల్లో కమలం గుర్తుపై ఓటు వేసి మోదీ సంక్షేమ పాలనకు మద్దతు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయుడు రాఘవరావు, పాలకొల్లు శ్రీనివాస్, మున్నా మిశ్రా, ఆంచట నాగస్వామి, రెహ్మతుల్లా తదితరులు పాల్గొన్నారు.

భట్టితోనే మధిర అభివృద్ధి

ఎర్రుపాలెం: మధిర కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్కను గెలిపించాలని కోరుతూ శనివారం మండలకేంద్రంలో పాండిచ్చేరి మాజీ సీఎం వైతిలింగం, స్థానిక నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మల్లెల లక్ష్మణరావు, దేవరకొండ రాజీవ్‌గాంధీ, బెజ్జం శ్రీకాంత్, దేవరకొండ శ్రీనివాసరావు, దేవరకొండ చిన్న వెంకటేశ్వర్లు, వెంకటరత్నం, గుడేటి బాబురావు, వెంకటేశ్వర్లు, ప్రభాకర్, అనీల్ కుమార్, ఏడుకొండలు, రోశయ్య, గుడేటి నాగేశ్వరావు, కిషోర్, సుధాకర్, మోహన్‌రావు, రాంబాబు, సతీష్ కుమార్, వేణు తదితరులు పాల్గొన్నారు.



గ్యారంటీ పత్రాలు అందిస్తున్న పాండిచ్చేరి మాజీ సీఎం వైతిలింగం, నాయకులు

పోలింగ్ కేంద్రాల పరిశీలన

ముదిగొండ: మండల పరిధిలోని గోకినేపల్లి, వెంకటాపురం, ముదిగొండలలో శనివారం ఎంపీడీఓ అశోక్, ఎంపీఓ సూర్యనారాయణలు పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఆయా గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాల్లో వసతులపై సిబ్బందితో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో బీఎల్ఓలు పాల్గొన్నారు.

ఓటు అమ్ముకోవద్దు..



ప్లకార్డుతో అవగాహన కల్పిస్తున్న చిన్నారులు

వైరారూరల్: మండలంలోని కొత్త ముసలిమడుగు గ్రామంలోని గిరిజన సాంఘీక సంక్షేమ పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న ఎ.నర్మద, వి.నిఖిత అను విద్యార్థినులు రాజ్యాంగం కల్పించిన ఓటును ప్రతిఒక్కరూ విధిగా వినియోగించుకోని ఓటు వేయడంతో పాటు ప్లకార్డు మీద ఓటును అమ్ముకోకు, ఓటును కొనుక్కోకు అని ప్రదర్శన నిర్వహించి అవగాహన కల్పించారు.

ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ



గోమాతకు పూజలు చేస్తున్న దృశ్యం

కల్లూరురూరల్: మండలంలోని చంద్రుపట్లలో శనివారం అభయ శ్రీశ్రీ ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ వేదపండితుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనేక గ్రామాల నుంచి భక్తులు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గొల్లమందల ప్రసాద్, మాగంటి ప్రభాకర్, విగ్రహదాత ఎర్రకృష్ణయ్య, మాగంటి నాగేశ్వరరావు, సూరయ్య, ముత్తయ్య, శ్రీను, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఓటు ప్రజాస్వామ్యానికి పునాది

కారేపల్లి: ఓటు ప్రజాస్వామ్యానికి పునాది అని, ప్రాణికోటి జీవులకు ప్రాణవాయువు ఎంత అవసరమో, ప్రజాస్వామ్య మనుగడకు ఓటు అంతే అవసరమని కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మీటకోటి సింహాచలం అన్నారు. శనివారం కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఓటు హక్కుపై అవగహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డబ్బులు, మద్యం వంటి ప్రలోభాలకు గురికాకుండా నిజాయితీగా ఓటు హక్కును వినియోగించుకోవాలనిన్నారు. ఈ సందర్భంగా.. 'ఈవీఎం మిషన్'ఫ్లెక్సీతో విద్యార్థులు ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు జయప్రకాశ్, దుర్గాప్రసాద్, అధ్యాపకులు మల్లిక, వనిత, రమ, లక్ష్మీనారాయణ, యాకయ్య, రాంబాబు, ఖసీం, బాబురావు, కవిత, కృష్ణవేణి, పాషా, సుధీర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



ఈవీఎం ఫ్లెక్సీని ప్రదర్శిస్తూ.. మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ మీటకోటి సింహాచలం

ప్రాథమిక పాఠశాలలో ఓటుపై అవగాహన



'ఓట్' రూపంలో కూర్చున విద్యార్థులు

సత్తుపల్లి: మండలంలోని కిష్టారం గ్రామం ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు కొండా ప్రభుదాసు ఆధ్వర్యంలో ఓటు యొక్క ప్రాముఖ్యతను తెలుపుతూ 'ఐ ఓట్ ఫర్ షూర్'అనే నినాదంతో స్కూల్‌లో విద్యార్థులతో ఓట్ అనే ఆకారంతో చేర్చి స్కూల్ పిల్లల తల్లిదండ్రులకు ఓటు ప్రాముఖ్యతను తెలిపే విధంగా అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. విద్యార్థులకు చిన్నతనం నుంచే ఓటు యొక్క ప్రాధాన్యతను వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో యువత, విద్యార్థులు పాల్గొన్నారు.

వందశాతం ఓటింగ్ నమోదు చేయాలి



అవగాహన కల్పిస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు దంతాల సుధాకర్

మధిర: అసెంబ్లీ ఎన్నికల్లో వందశాతం ఓటింగ్ నమోదు చేయాలని ప్రభుత్వ ఉపాధ్యాయుడు దంతాల సుధాకర్ తెలిపారు. కల్లూరు మండలం చెన్నూరుకు చెందిన సుధాకర్ చేపట్టిన ఓటరు చైతన్య కార్యక్రమాన్ని మధిరలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాఠశాల సమయంలో కాకుండా, సెలవు రోజుల్లో ఓటరు చైతన్య కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు తెలిపారు. పట్టణంలోని ఆర్వీ కాంప్లెక్స్, అంబేడ్కర్ సెంటర్, రైల్వేస్టేషన్ తదితర ప్రాంతాల్లో ఓటరు చైతన్య కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఘనంగా సెమీక్రిస్మస్ వేడుకలు

పెనుబల్లి: పెనుబల్లి జెహెచ్ఎంఎస్ చర్చిలో పాస్టర్ రెవ।। వరప్రసాద్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు పాస్టర్ రెవ।। కృపాకర్ హాజరై క్రైస్తవులకు సెమీ క్రిస్మస్ వేడుకల ఆవశ్యకతను వివరించారు. యేసుక్రీస్తు చూపిన శాంతి మార్గాన్ని ప్రజలంతా పాటిస్తే సుఖ సంతోషాలతో సంతోషంగా జీవించవచ్చన్నారు. క్రైస్తవులంతా క్రిస్మస్ పండుగను సంతోషంగా జరుపుకోవాలన్నారు. మండలంలోని పాస్టర్ ఫెలోషిప్ పాస్టర్లంతా కలిసి సెమీక్రిస్మస్ కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచారు. ఈ వేడుకలకు క్రైస్తవులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. అనంతరం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాస్టర్లు గద్దం యోహాను, జీ.తిమోతి, కె.మిషక్, నతానియేలు, ఐజక్, నాగేశ్వరరావు, మహిమరాజు, కె.తిమోతి, దేవదానం, కె.భాస్కర్‌రావు, సంఘస్తులు పి.నాగేశ్వరరావు, శేఖర్, యేసేపు, రాము, దానియేలు తదితరులు పాల్గొన్నారు.



జెహెచ్ఎంఎస్ చర్చిలో సెమీ క్రిస్మస్ కేక్ కట్ చేస్తున్న పాస్టర్లు